ఆరు గ్యారెంటీలతో అందరికీ లబ్ధి

ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరిస్తాం

- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్
- గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన

చిన్నగూడూరు మండల కేంద్రంలో దరఖాస్తు చేసుకొనేందుకు పోటెత్తిన ప్రజలు

మహబూబాబాద్ రూరల్/ కేసముద్రం/నెల్లికుదురు, జనవరి 3 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చామని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా బుధవారం ఆయన మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లిలో, కేసముద్రం మండలంలోని కాట్రపల్లి, ఉప్పరపల్లి, బేరువాడ, తాళ్లపూసపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభలో, నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సర్పంచ్ బిరవెల్లి యాదగిరిరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేసేందకు ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేయనున్న అభయాస్తం ఆరు గ్యారెంటీలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన వారికి లబ్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సందా వీరన్న, ఉప సర్పంచ్ వేణు, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సెక్రటరీ కుటుంబరావు, కేసముద్రంలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, జల్లె సైదమ్మ, గుగులోత్ సునీత, ఎల్లబోయిన సారయ్య, బండారు వెంకన్న , ముదిగిరి సాంబయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సూర్యనారాయణ, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో దామోదర్, నెల్లికుదురులో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, ఎంపీటీసీ వెన్నాకుల వాణి, ఉప సర్పంచ్ జీ యాకయ్య, నియోజకవర్గ ప్రజాపాలన అధికారి సూర్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి పీ రామారావు, ఏసీజీఈ మండుల శ్రీరాములు, ఎంపీడీవో శేషాద్రి, తొర్రూరు సీఐ సత్యనారాయణ, ఏవో నెలకుర్తి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి

ఇనుగుర్తి జనవరి 3 : తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసుల పాలైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమ నాయకుడు గండు నాగన్న కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం తహసీల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ భగవాన్, కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్‌కు ఆరు గ్యారెంటీల దరఖాస్తును అందజేశారు. తెలంగాణ ఉద్యమకారులు ఆరు గ్యారెంటీలను అందించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు పింగిలి శ్రీనివాస్, బూర రఘుపతి, లింగ్యానాయక్, సోమిరెడ్డి, లింగాల నర్సయ్య పాల్గొన్నారు.

చిన్నగూడూరు ప్రజల అవస్థలు

చిన్నగూడూరు : మండల కేంద్రంతోపాటు ఉగ్గంపల్లిలో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. మేజర్ గ్రామ పంచాయతీలో 12 వార్డులకు ఏడు కౌంటర్లు మాత్రమే ఏర్పాటు చేయడంతో దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు ఇబ్బందిపడ్డారు.

పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

మరిపెడ : ఆరు గ్యారెంటీల కోసం పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తహసీల్దార్ సైదులు అన్నారు. బుధవారం ఆయన తానంచర్ల గ్రామ సభలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్వేతాముఖేష్, కందిబండ ప్రసాద్ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల: ముల్కనూర్ జీపీ ప్రజాపాలన దరఖాస్తులను జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీటీసీ వెంకట్‌లాల్ , సర్పంచ్ వట్టం జానకీరాణి స్వీకరించారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కొమ్ములవంచ, వంతడపల, పెద్ద నాగారం, జయపురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రెడ్డి, కలమ్మ, యాకయ్య ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో భారతి, ఎంపీవో సోంలాల్ తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారంలో సర్పంచ్ హిమబిందు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పర్‌పాషా, ఎస్సై రమేశ్ బాబు, అధికారులు పాల్గొన్నారు.



కేసముద్రం: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పెద్దవంగరలో

పెద్దవంగర : ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. బుధవారం పెద్దవంగర మండలంలో అవుతాపురం, వడ్లకొత్తపల్లి, కొరిపెల్లి, పోచంపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: డోర్నకల్ మండలంలోని తోడేళ్లగూడెం, ముల్కలపల్లి, ఫకీరా తండా, మల్లాయకుంట తండా జీపీలు, మున్సిపాలిటీలోని 15వ వార్డులో బుధవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. అధికారులు ప్రజలను నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎంపీడీవో చలపతి రావు, తహసీల్దార్ నాగ భవాని, ఎంపీవో మున్వర్‌భేగ్ పాల్గొన్నారు.

8న సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్, జనవరి 3 : జిల్లా సర్వసభ్య సమావేశం ఈ నెల 8న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజాపరిషత్ మహబూబాబాద్ కార్యాలయంలో సమావేశం ఉంటుందని, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్, జనవరి 3 : సమాచార ఫౌరసంబంధాల శాఖ జిల్లా అధికారి కార్యాలయంలో ఏపీఆర్‌వో పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కే శశాంక సూచించారు. ఈ ఉద్యోగానికి బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ ఎనీ సబ్జెక్టు తోపాటు డిప్లోమా ఇన్ జర్నలిజం అర్హత ఉండాలన్నారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫొటోగ్రాఫర్) పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత, ఫొటోగ్రఫీలో 5 ఏళ్ల అనుభవం గల వారు, పబ్లిసిటీ అసిస్టెంట్(వీడియో కెమెరామెన్)పోస్టుకు ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు ద్వారా సినిమాటోగ్రఫీలో డిప్లొమా లేదా తత్సమాన ఆమోదిత అర్హతలున్న వారు మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి రూ.36,750, పబ్లిసిటీ అసిస్టెంట్, ఫొటోగ్రాఫర్, వీడియో కెమెరామెన్‌కు రూ.27,130 వేతనం ఇస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న వారు నేరుగా జిల్లా ఫౌరసంబధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మాజీ మంత్రులను కలిసిన ఎంపీ కవిత

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఎంపీ మాలోత్ కవిత

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును బుధవారం హైదరాబాద్‌లో ఎంపీ మాలోత్ కవిత మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందజేశారు.

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి ప్రత్యూష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 వరకు ఆన్‌లైన్ మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహిస్తామన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

డోర్నకల్/ కురవి, జనవరి 3: అనారోగ్యంతో బాధపడుతున్న వెన్నారం సర్పంచ్ బోయినపల్లి వెంకన్నను బుధవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గొల్లచర్ల గ్రామంలో చేరెడ్డి మురళీధర్ (60) ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను రెడ్యా పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వీరన్న, ఎంపీపీ బాలూనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్న రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, జడ్పీటీసీ కమలారామనాథం, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, కౌన్సిలర్ శరత్‌బాబు ఉన్నారు. అలాగే సీరోలు మండల కేంద్రానికి నాయిని రామకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం

కురవి, జనవరి 3 : చింతపల్లి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి బదిలీపై కొత్తూరు (సీ) కి వెళ్లిన ఇస్లావత్ లచ్చిరాంను బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్, ఎస్ఎంసీ చైర్మన్ తారావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

గౌడ కమ్యూనిటీ హాల్‌కు రూ.20లక్షల మంజూరు

కేసముద్రం, జనవరి 3: మండల కేంద్రంలో నిర్మిస్తున్న గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు సంఘం మండల అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవితను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో చీకటి వెంకట్రామనర్సయ్య, ఉట్కూరి అశోక్, చీకటి వేలాద్రి, కన్న యాకయ్య, వెంకన్న, రవీందర్‌గౌడ్, వేముల రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ చేయాలి

బయ్యారం, జనవరి 3: రెండవ విడుతలో గొర్రెల కోసం డీడీలు కట్టిన వారికి వెంటనే పంపిణీ చేయాలని గొర్రెల పెంపకదారుల సహకార సంఘం మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య కోరారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో యాదవులు, గొల్లకురుమలకు 75శాతం సబ్సిడీతో గొర్రెల అందజేశారని, గత ఆగస్ట్‌లో రెండో విడుత గొర్రెల పంపిణీ కోసం ఒక్కొక్కరి వాటాగా కలెక్టర్ అకౌంట్లో రూ.43,750 చొప్పున జమ చేశామన్నారు. ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డీడీలు కట్టిన డబ్బులు వాపస్ తీసుకొమ్మంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఇబ్బందులు పడి మిత్తికి పైసలు తెచ్చి డీడీలు కట్టి గొర్రెల కోసం ఎదురుచూస్తుంటే డబ్బులు తిరిగి ఇవ్వడం సరికాదన్నారు. డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

'హక్కులకు భంగం కలిగించేందుకే దీక్షలు'

బయ్యారం, జనవరి 3 : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల హక్కులకు భంగం కలిగించేందుకే గిరిజనేతరులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గిరిజన చట్టాలను సవరించాలని, గిరిజనేతరులకు ఏజెన్సీలో హక్కులు కల్పించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలను తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచే ఏజెన్సీ పరిరక్షణకు పలురకాల చట్టాలు ఉన్నాయని, వాటిలో గిరిజనుల భూములను రక్షించాలని, వడ్డీ వ్యాపారాలను నియంత్రించాలని ఉన్నా నేటికీ అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు ఈసం వెంకటేశ్వర్లు, పడిగ నాగేశ్వర్‌రావు, తాటి మధు, కోర్స నరేశ్ , కోటేశ్వరావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గరం గరంగా సోషల్ ఆడిట్ గ్రామసభ

చిన్నగూడూరు, జనవరి 3: ఉపాధి పథకంలో భాగంగా చేపట్టిన పనులపై బుధవారం చిన్నగూడూరు గ్రామసభలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సభకు సోషల్ ఆడిట్ బృందం తప్పా మండలస్థాయి అధికారులు హాజరు కాకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేసి నెలలు గడుస్తున్నా డబ్బులు చెల్లించడం లేదని గ్రామస్తులు సోషల్ ఆడిట్ బృందం సభ్యులకు వివరించారు. పనులకు వెళ్లని వారి పేరున మస్టర్‌లో హాజరు వేసి ఈజీఎస్ సిబ్బంది, సీనియర్ మేట్లు డబ్బుల డ్రా చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. ఉపాధి పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి దుర్వినియోగమైన డబ్బులను రికవరీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఒలింపిక్ క్రీడలకు శ్రీవేక్ సిద్ధార్థ

గార్ల, జనవరి 3ఐ గార్ల మండల కేంద్రానికి చెందిన ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ ఒలింపిక్ బాస్కెట్ బాల్ క్రీడకు ఎంపికయ్యాడు. ఈ నెల 6 నుంచి 11 వరకు పంజాబ్ రాష్ట్రంలో జరిగే క్రీడల్లో పాల్గొననున్నాడు.

పల్లె ప్రకృతివనం ధ్వంసం

కురవి, జనవరి 3 : కొత్తూరు (సీ) గ్రామ శివారులో గుజిలితండా వద్ద పల్లె ప్రకృతివనాన్ని బుధవారం గుర్తుతెలియని వ్యక్తి ధ్వంసం చేశారు. పంచాయతీ కార్యదర్శి అశోక్ కురవి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చెర్లపాలెం పాఠశాలలో విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీ రాజేందర్‌రెడ్డి దంపతులు

ఉన్నత ఆశయాలతో ఎన్ఆర్ఐల సేవలు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు, జనవరి 3: సొంత గడ్డపై మమకారంతో ప్రవాస భారతీయులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మామ, ప్రవాస భారతీయుడు డాక్టర్ రాజేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో స్కాలర్‌షిప్‌ల వితరణ, అన్నదానం, పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరాల నిర్వహణ, విద్యార్థులకు వాటర్‌బాటిళ్లు పంపిణీ చేశారు. చెర్లపాలెం జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో రూ.50వేల విలువైన స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నేతలు తిరుపతిరెడ్డి, నరేందర్‌రెడ్డి, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పెదగాని సోమయ్య, పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

కురవి, జనవరి 3: కంచర్లగూడెంలో ప్రజాపాలన దరఖాస్తులను కలెక్టర్ శాశంక బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, DUDIPALA RAMREDDY (New Name) Previously called DUDIPALA RAMU (Old Name), R/o H.No. 4-74, Vill: Mailaram, Mdl: Shyampet, Hanumakonda Dist.-506319. T.S India and solemnly declare.

CHANGE OF NAME

I, ALTAF AHMED MOHAMMED, F/o. ARHAM AHMED (Given name), and MOHAMMED (Surname) holding Passport No. V6804434 issued at RIYADH, SAUDI ARABIA, on 07/06/2022, hereby announce to change my minor son's name as ARHAM ALTAF (Given name), and MOHAMMED (Surname) R/o. H.No. 3-1-259, Kakatiya Colony, Hanamkonda, Warangal, TS., India for all future purposes.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మహోన్నతురాలు 'ఫూలే'

- స్త్రీ విద్య అభివృద్ధికి కృషి
- జిల్లావ్యాప్తంగా ఆమె జయంతి వేడుకలు
- సావిత్రీబాయి సేవలను కొనియాడిన నేతలు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు, డీఎస్పీ

మహబూబాబాద్, జనవరి 3 : వెనకబడిన కులాల్లో విద్యాభివృద్ధికి కృషి చేసిన మహోన్నతురాలు సావిత్రీబాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవరావు, మా అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేంద్రమ్ అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ సుంకరనేని నాగవాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు.

తొర్రూరులో..

తొర్రూరు : సావిత్రీబాయి పూలే జయంతిని తొర్రూరులో ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయ కూడలిలోని ఆమె విగ్రహానికి మండల విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సావిత్రీబాయి పూలే ఆమె చిత్రపటానికి ప్రిన్సిపాల్ బొలుగాని రాములు, అధ్యాపక బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సావిత్రీబాయి స్ఫూర్తితో మహిళలు రాణించాలి

మహబూబాబాద్ రూరల్ : సావిత్రీబాయి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డీఎస్పీ సత్యనారాయణ సూచించారు. గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం జమాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో విద్యార్థులు ముందుండాలి

మహబూబాబాద్ రూరల్ : సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలని బానోత్ భీమ్లానాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన సావి త్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కురవిలో..

కురవి: కురవి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి హెచ్ఎం శర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, రవి, మంగీలాల్, ధర్మ, కరంచంద్ పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

కేసముద్రం : సావిత్రీబాయి పూలేను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ హెచ్ఎం యాకాంతంగౌడ్ అన్నారు. శ్రీ వివేకవర్ధిని హైస్కూల్, మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీసీ జాక్ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్, జనవరి 3: చదువుల తల్లి సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ సీనియర్ మండల నాయకురాలు వరలక్ష్మి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం డోర్నకల్ మండల కేంద్రంలోని మైనార్టీ బాలికల పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూల మాలలు నివాళులర్పించారు.

బయ్యారంలో..

బయ్యారం/గార్ల : బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కోటేశ్, ఎన్ఎస్ఎస్ పీవో సంతోష్ పాల్గొన్నారు. గార్ల మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శం

నర్సింహులపేట : సాయిత్రీబాయి పూలే నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శమని పెద్దనాగారం కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీమతి అన్నారు. బుధవారం సాయిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : కుమ్మరికుంట్ల, వాల్యతండా పీఎస్ పాఠశాలల్లో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెద్దవంగరలో

పెద్దవంగర : సావిత్రీబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమని బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు రాంపాక కిరణ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు:మండలకేంద్రంతోపాటు జయ్యారం ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రంలో హెచ్ఎం ఉషశ్రీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తగూడలో..

కొత్తగూడ : కొత్తగూడ మండలంలోని పొగుళ్ల పల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం విష్ణువర్ధన్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించారు.

మూడేళ్ల బాలుడిపై వేడి నీళ్లు

చికిత్స పొందుతూ మృతి

లక్ష్మణ్ (ఫైల్)

డోర్నకల్, జనవరి3: మూడేళ్ల బాలుడిపై వేడి నీళ్లు పడగా, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన డోర్నకల్ మండలం రాముతండాలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన నునావత్ వీరన్న-కళ్యాణి దంపతులకు పెద్ద కుమారుడు భార్గవ్, ఇద్దరు కవల పిల్లలు రామా, లక్ష్మణ్(3) ఉన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి స్నానం కోసం కళ్యాణి వాటర్‌హీటర్‌తో నీళ్లు మరిగించి బకెట్‌లో బయటపెట్టింది. గ్యాస్ స్టాప్‌పై ఉన్న కూర చూసేందుకు వంటింట్లోకి వెళ్లింది. బకెట్ వద్దకు ఆడుకుంటూ లక్ష్మణ్ రాగా, వేడి నీళ్లు అతడి శరీరంపై పడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మం ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తలించగా చికిత్స పొందుతూ